# పెన్షన్ కోసం వృద్ధుల నిరసన

**గుండుమాల్ మేజర్ న్యూస్:** గుండుమాల్ మండల కేంద్రానికి వృద్ధుల వికలాంగులు పెన్షన్ డబ్బులు ఇవ్వాలని గుండుమాల్ కోస్గి ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు మార్చి నెల పెన్షన్ ఇంతవరకు ఇవ్వకపోవ డంతో తమ అవసరాలకు మందులకు డబ్బులు లేక అవస్థలు పడుతున్నామని అన్నారు తపాలా అధికారిని అడిగితే పెన్షన్ డబ్బులు రాలేదని అంటున్నారని చేసేది లేక రోడ్డెక్కి నిరసన చేపట్టామని అన్నారు



**తపాలా అధికారి మొహమ్మద్ అఫ్జల్ వివరణ :** మండలంలోనే కాదు నారాయణపేట జిల్లాలోనే ఇంతవరకు పెన్షన్ డబ్బులు రలేదని అన్నారు


మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

బుధవారం 26 మార్చి 2025 పేజీలు 8


# మహిళలు వ్యాపార రంగంలో ముందుకు సాగాలి

## - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** వ్యాపార రంగంలో మహిళలు వినూత్న ఆలోచనలతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. నారాయణ పేట జిల్లా కేంద్రంలో జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించడం, దేశంలోనే మహిళా సమాఖ్య ద్వారా నడిపే పెట్రోల్ బంక్ ఇదే కావడంతో నారాయణ పేట జిల్లాకు ఎంతో పేరు, ప్రఖ్యాతలు వచ్చాయని, నిజంగా ఇది జిల్లా మహిళలు సాధించిన గొప్ప విజయమని కలెక్టర్ తెలిపారు. నారాయణ పేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో మంగళవారం జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జిల్లా మహిళా సమాఖ్య సభ్యులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు వ్యాపార రంగ%శీ%లో రాణిస్తారని, పొదుపు అంటేనే మహిళలు.. మహిళలు అంటేనే పొదుపు అనే నానుడి ఉందన్నారు. అయితే మహిళలు వ్యాపార వేత్తలు గా ఎదగడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు. ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులు,రైస్ మిల్లులు, సోలార్ పవర్ ప్లాంట్స్ ఇస్తోందని తెలిపారు. మహిళలు ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నారు. మహిళా సమాఖ్య పెట్రోల్ బంక్ ఏర్పాటుతో నారాయణ పేట జిల్లాకు దేశ వ్యాప్తంగా మంచి గుర్తింపు వచ్చిందని, అదే విధంగా ఇంకా ఏదైనా వినూత్నంగా ఆలోచించి వ్యాపార పరంగా జిల్లా మహిళా సమాఖ్య మరో ముందడుగు వేయాలని ఆమె కోరారు. జిల్లా సమాఖ్య సభ్యులు అందరూ చర్చించి ఇంకా వేరే ఏదైనా వ్యాపారం చేయాలని అనుకుంటే డిఆర్ డీఏ కు తెలపాలన్నారు. మహిళా సమాఖ్యల సభ్యులకు తాము అండగా ఉంటామని, ప్రభుత్వ పరంగా అన్ని సహాయ సహకారాలు అందేలా చూస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ భరోసా ఇచ్చారు. మక్తల్ లోనూ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ను ఏర్పాటు చేయాలని ఉందని, మక్తల్ ఎంపీడీఓ కార్యాలయం పక్కన ప్రభుత్వ స్థలం ఉందని, ఆ స్థలం సమాఖ్య కు ఇప్పిస్తే అక్కడ తాము పెట్రోల్ బంక్ ను ఏర్పాటు చేసుకుంటామని మక్తల్ మండల మహిళా సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు కలెక్టర్ ను కోరారు. స్పందించిన కలెక్టర్ జిల్లాలో రెండో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తే మంచిదే అని, కానీ హైవే పక్కన స్థలంలో ఏర్పాటు చేస్తే బావుంటుందని చెప్పారు. మక్తల్ లో ఎంపీడీఓ కార్యాలయం పక్కన ఉన్న ప్రభుత్వ స్థలం విషయమై తాను మక్తల్ తహసిల్దార్, ఎంపీడీఓ లతో మాట్లాడి వివరాలు తెప్పించు కుంటానని ఆమె తెలిపారు. మహిళలు సూపర్ మార్కెట్, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్, ప్రైవేట్ స్కూల్ ఏర్పాటు, మహిళలు తయారు చేసే ఉత్పత్తులను ఆన్ లైన్ మార్కెటింగ్ చేయడం లాంటి వ్యాపారాలను ఎంచుకోవాలని కలెక్టర్ సూచించారు. గతంలో జిల్లాకు చెందిన మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించేందుకు ఓ వెబ్ సైట్ ఉందని, ప్రస్తుతం ఆదే వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ విక్రయాలు చేయవచ్చని తెలిపారు. ఇప్పటికిప్పుడు ఏదో ఒకటి ఆలోచించ కుండా వారం రోజులు సమయం తీసుకుని ఏ వ్యాపరమైతే బావుంటుంది అని బాగా ఆలోచించిన తర్వాతే మరోసారి నిర్వహించే జిల్లా మహిళా సమాఖ్య సమావేశంలో అభిప్రాయం చెప్పాలని ఆమె సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ ను జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు చంద్ర కళ శాలువ్వా,పికతో సన్మానించారు. అలాగే జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులతో పాటు అన్ని మండలాల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులను జిల్లా కలెక్టర్ జ్ఞాపిక, శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మొగులప్ప, అడిషనల్ డి ఆర్ డి ఓ అంజయ్య, జిల్లా సమాఖ్య కార్యదర్శి, కోశాధికారి, అన్ని మండలాల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు

## ఆర్అండ్ఆర్ కాలనీలో

# అన్ని వసతులు కల్పించాలి

## - ఆర్అండ్ఆర్ కమిషనర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ఉదండపూర్ రిజర్వాయర్ నిర్వాసిత కుటుంబాలకు కేటాయించిన అర్%డ%అర్ కాలనీలలో అన్ని రకాల మౌలిక సౌకర్యాలు వేగవంతం చేయాలని ఆర్ అండ్ ఆర్ కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో ఆర్ అండ్ ఆర్ కమిషనర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తోకలిసి రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో అర్%డ%అర్ పనులు సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉదండపూర్ రిజర్వాయర్ కింద వల్లూరు, ఉదండపూర్,తుమ్మల కుంట తండా, రేగడి పట్టి తండా, చిన్నగుట్ట తండా, శామ గడ్డ తండా, ఒంటి గుడిసె తండా, పోలేపల్లి వ్యవసాయ క్షేత్రం లో ఇండ్లు, కోల్పోయిన నిర్వాసిత కుటుంబాలకు అవార్డు అందుకున్న వారందరికి పునరావాసం కింద మూడు వందల గజాల స్థలం, వారి అవసరాలకు ప్రైమరీ హెల్త్ సెంటర్, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, వెటర్నరీ హాస్పిటల్, కమ్యూనిటీ హాల్స్, పార్కులను ఏర్పాటు పనులు నిర్దేశించిన సమయం లోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ వాటర్ పైపులైన్లు ఇచ్చిన గడువులోగా త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు.ఇంజినీరింగ్ అధికారులు పనుల నిర్వహణలో అలసత్వం వహించ రాదని అన్నారు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అర్ అండ్ అర్ కింద తీసుకున్న చర్యలు వివరించారు రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, స్పెషల్ కలెక్టర్ (ఎల్. ఎ.) మధుసూదన్ నాయక్, ఆర్డీవో నవీన్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, సర్వే లాండ్ రికార్డు, పంచాయతీరాజ్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ఎల్‌బిసి టన్నెల్లో మరో మృతదేహం లభ్యం



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం అమరాబాద్ మండలం దోమలపెంట సమీపంలో గల ఎస్ఎల్బిసి టన్నెల్ ప్రమాదంలో సిబ్బంది మృతి ఘటనలో మంగళవారం మరో మృతదేహం లభ్యమయింది గత నెల రోజులుగా రెస్క్యూ టీం కొనసాగిస్తున్న సహాయక చర్యల్లో భాగంగా డి1 డి 2 బ్లాక్ సమీపంలో లోకో ట్రైన్ శిథిలాల కింద మృతదేహం లభ్యం అయింది. గ్యాస్ కన్వేర్ బెల్ట్‌కు 50 మీటర్ల దూరంలో మినీ హిటాచితో మట్టి తవ్వుతుండగా మృతదేహం కాలు కనిపించగా గ్యాస్ కట్టర్లతో శిథిలాలను కట్ చేసి మృతదేహాన్ని రెస్క్యూ బృందం వెలికి తీసి మృతదేహాన్ని యూపీ కి చెందిన ఇంజనీర్ మనోజ్ గా అధికారులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు అనంతరం మృతదేహాన్ని నాగర్ కర్నూలు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని కుటుంబ సభ్యుల సమస్యలను గుర్తించి వారికి అప్పగించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఎస్ఎల్‌బిసి టర్నల్ లో జరిగిన ప్రమాద ఘటనలో ఇప్పటివరకు రెండు మృతదేహాలు లభ్యం అయ్యాయి.మరో ఆరుగురి కోసం రిస్క్యూ బృందం అన్వేషణ కొనసాగిస్తోంది.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

## - పంట మార్పిడికి శ్రీకారం చుట్టాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**అమరచింత, మేజర్‌న్యూస్:** రైతులు ఆయిల్ ఫామ్ పంటలను సాగు చేసినట్లయితే అధిక లాభాలను పొందవచ్చునని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం అమరచింత మండల పరిధిలోని నాగల్ కడుమూర్ లో రైతు వేదికలో రైతులకు వివిధ పంటల సాగుపై జిల్లా వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖల ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కువ కాలం ఒకే పంటను వేసే పద్ధతికి రైతులు స్వస్తి చెప్పి పంట మార్పిడికి శ్రీకారం చుట్టాలని రైతులకు సూచించారు. రైతులు ఎటువంటి అపోహలకు గురికాకుండా ఆయిల్ ఫామ్ పంటలు సాగు చేసేందుకు రైతులు ముందుకు వచ్చి అధిక దిగుబడిని అధిక లాభాలను పొందవచ్చునని రైతులకు ఆయన సూచించారు. రాబోయే నాలుగైదు నెలలు ఈ ప్రాంతంలోనే ప్రియునిక్ వారి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ కూడా ఏర్పాటు కాబోతుందని రైతులకు తెలిపారు. ఆయిల్ ఫాం సాగు చేసుకునే రైతులకు మెయింటినెన్స్ చార్జీలు, డ్రిప్పు వంటివి ప్రభుత్వం రైతులకు అందిస్తోందని తెలిపారు. పంట సాగు అయిన తర్వాత ఫామ్ ఆయిల్ గింజలను కూడా కంపెనీవారే కొనుగోలు చేస్తారని రైతులందరూ ఎలాంటి ఇబ్బందులు చెందాల్సిన అవసరం లేదని ఇందుకోసం ప్రత్యేకంగా ప్రభుత్వం చట్టం తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. వరి, ఇతర పంటలలో మాదిరిగా ఆయిల్ ఫామ్ సాగులో చీడపీడల బాధలు ఉండవని మెయింటెన్స్ చాలా తక్కువగా ఖర్చు అవుతుందని రైతులకు సూచించారు. ఈ ప్రాంతంలో ఎవరైనా రైతులు ఆయిల్ ఫాం సాగు చేయడానికి ఆసక్తి చూపినట్లయితే వ్యవసాయ క్షేత్రాలకు ప్రభుత్వం తరఫున రైతులను తీసుకువెళ్తామని రైతులకు కలెక్టర్ తెలియజేశారు. ప్రస్తుతం జిల్లాలో 5500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు జరుగుతుందని కలెక్టర్ రైతులకు వివరించారు. ఈ సమావేశంలో నాలుగేళ్ల కిందట ఆయిల్ ఫాం సాగు చేసి ఆ పంటల ద్వారా లబ్ధి పొందుతున్న వెంకటేశ్వర్ రెడ్డి, వెంకట్ రెడ్డి రైతులు తమ అనుభవాలను సమావేశంలో రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి అక్బర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు నాయక్, మండల వ్యవసాయ అధికారి అరవింద్, తదితరులు పాల్గొన్నారు.



## భక్తికి నిదర్శనం హనుమాన్ దీక్ష



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** భక్తికి నిదర్శనం హనుమాన్ దీక్ష అని లోక 41రోజులపాటు మాలదారణ చేసి శ్రీరామనవమి అనంతరం కిష్కింద ఆంజనేయ స్వామికి ఇరుముడి సమర్పించడం మానవ జన్మ కు సుకృతమని గురుస్వామి శరణప్ప చారి అన్నారు మంగళవారం హనుమాన్ సాయి దేవాలయంలో 28మంది హనుమాన్ మాల దారణ చేపట్టారు ఈ సందర్భంగా కలశపూజ హనుమాన్ చాలిసా పారాయాణం భజన ప్రత్యేక పూజల తో పాటు మహా మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు ఈకార్యక్రమంలో చింత శ్రీకాంత్ ప్రవీణ్ సచిన్ అఖిల్ నందు రాజా మధు గణేష్ విజయ్ అశోక్ శివ తేజ తదితరులు పాల్గొన్నారు

## నారాయణ రెడ్డి, జగదీశ్ లకు గ్లోబల్ బిజినెస్ అవార్డు

### - గ్రేట్ ఇండియన్ ట్యాక్స్ పేయర్స్‌కు సన్మానం




**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** గ్లోబల్ బిజినెస్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన గ్రేట్ ఇండియన్ ట్యాక్స్ పేయర్స్ అవార్డ్స్ కార్యక్రమం విజయవంతమైంది. భారతదేశంలో నిబద్ధతతో, క్రమంతప్పకుండా ట్యాక్స్ చెల్లిస్తున్న బాధ్యతాయుత పౌరులను గౌరవించేందుకు గ్లోబల్ బిజినెస్ నెట్‌వర్క్ ఛైర్మన్ కడారి శ్రీధర్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 4 గంటలకు, హైదరాబాద్‌లోని రెడ్ హిల్స్‌లో ఉన్న ఇండస్ట్రీ భవన్లో ఈ కార్యక్రమం జరిగింది. వ్యాపార రంగంలో విశేష విజయాలు సాధించిన వ్యక్తులకు గ్లోబల్ బిజినెస్ అవార్డులు అందజేశారు. హెల్త్ మరియు టర్మ్ ఇన్సూరెన్స్ రంగంలో నిబద్ధతతో సేవలు అందిస్తున్న మహబూబ్ నగర్ వాస్తవ్యులు జి. నారాయణ రెడ్డి, కాసోజు జగదీశ్ ఈ అవార్డు అందుకున్నవారిలో ఉన్నారని మంగళ వారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నిమ్స్ లైజన్ ఆఫీసర్ డా. మార్త రమేశ్ పాల్గొనగా, అతిథులుగా ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ సెక్రెటరీ సోమ శ్రీనివాస్ రెడ్డి, రాఘవేంద్ర టింబర్ మార్ట్ అధినేత అశోక్ రెడ్డి హాజరయ్యారు. ఆత్మీయ అతిథులుగా ఇండియన్ ఆర్మీ ఇంజినీర్ కృష్ణారెడ్డి, నిమ్స్ పారా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డా.శ్రీనివాస్, ప్రత్యేక అతిథిగా వాసు ఆర్ట్స్ గ్యాలరీ ప్రతినిధి అభిలాష్ హాజరై విజేతలకు అవార్డులను అందజేశారు. ఈ అవార్డు గ్రహీతల సేవలను గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డా. వంగీపురం శ్రీనాథాచారి ప్రత్యేకంగా అభినందించారు.

## పంట పొలాలకు వెళ్లే నీటి కాలువ ఒడ్డు మట్టి అక్రమంగా తొలగింపు



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం కన్మనూర్ గ్రామంలో కోయిల్ సాగర్ లిఫ్టికెనల్ తిలేరు పంప్ హౌస్ నుండి పుట్టగడ్డ అప్పంపల్లి గ్రామం చెరువు నుండి కన్మనూర్ ఉండే కోడ్ మీదుగా దాదాపు ఉంద్యాల గ్రామం వరకు రైతులకు పంట పొలాలకు వెళ్లే సాగునీటి డి 12 కాల్వ కుడి పక్కన కన్మన్నూర్ గ్రామానికి చెందిన కొందరు రైతులు పట్టపగలే తమ పొలాలకు సోమ వారం, మంగళవారం, రెండు రోజులతో పాటు ఏకధాటిగా జెసి పి సహాయంతో ట్రాక్టర్ల నుండి మట్టి తోలుతూ ఖాళీ చేస్తున్న సంబంధించిన ఇరిగేషన్ శాఖ అధికారులు మాత్రం ఏమి తెలియనట్టు ఉన్నారు. ఇప్పటికైనా అధికారులు అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## శాంతి భద్రతలపై దృష్టి పెట్టండి, నేటియువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు

### - సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలి - జిల్లా డిఎస్పి వెంకటేశ్వర్లు





**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్** మండలంలోని ఆయా గ్రామాలలో శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా డిఎస్పి వెంకటేశ్వర్లు ఆదేశించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు.స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే కేసులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు.ఫిర్యాదుదారుల పట్ల ఫ్రెండ్లీ పోలీసింగ్ పాటిస్తూ వారి ఫిర్యాదులను సానుకూలంగా స్పందిస్తూ పరిష్కరించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలను యువత తీరుపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. నేటి యువత చెడు వ్యసనాలకు బానిసలై తన విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు.గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు.సీసీ కెమెరాల పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.డిఎస్పీ వెంట భూత్పూర్ సీఐ రామకృష్ణ ,స్థానిక ఎస్సై రామ్ లాల్ నాయక్, ట్రైనింగ్ ఎస్సై భాస్కర్, ఏఎస్ఐ వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

## పండుగలు సోదరభావాన్ని నింపుతాయి

### - డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి - మాజీ కౌన్సిలర్ అమీరుద్దీన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పండుగలు ప్రజల్లో సోదరభావాన్ని నింపుతాయని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులో భాగంగా నారాయణపేట ఈద్గా కమిటీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ అమీరుద్దీన్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నారాయణపేటలోని వారి నివాసంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు రాజ్ కుమార్ రెడ్డి పండ్లను తినిపించారు. అనంతరం రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. పండుగలను అన్నివర్గాల ప్రజలు కలిసిమెలిసి జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఇటీవల గౌరవ డాక్టరేట్ అందుకున్న రాజ్ కుమార్ రెడ్డిని ముస్లిం సోదరులు పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా ముస్లింలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను రాజ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. వారి సమస్యలను తెలుసుకున్న ఆయన ఆయా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ అబ్దుల్ సలీం, జాకీర్ హజారి, దస్తగీర్ చాంద్, మొయినుద్దీన్, మొహమ్మద్ తఖీ మొజిన్, గౌస్, ఆరీఫ్, మొహ్మద్ ఇస్మాయిల్ హజారి, ఈజాజ్ మడ్కీ, మొజిన్, ఫౌండేషన్ సభ్యులు గద్దం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, హన్మంత్, శ్రీనివాస్ రెడ్డి, వై.సంతోష్, గోపాల్, శివరాజ్, నర్సింహులు, చామకూర నగేష్, ఎం.సంతోష్, నందుకుమార్, అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ ప్రథమ ప్రధాన కార్యదర్శి అప్పారి ఆశయాలను కొనసాగిద్దాం

### - టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ కోశాధికారి ఎన్.కిష్టయ్య



**పాలమూరు మేజర్‌న్యూస్:** యుటిఎఫ్ ఉద్యమ పితామహుడు అప్పారి వెంకటస్వామి ఆశయాలు కొనసాగించాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ కోశాధికారి ఎన్ కిష్టయ్య అన్నారు. అప్పారి వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా మంగళవారం యుటిఎఫ్ కార్యాలయం లో యుటిఎఫ్ ప్రథమ ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్.కిష్టయ్య మాట్లాడుతూ హక్కులు బాధ్యతలు ఉద్యమానికి రెండు నేత్రాలుగా ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లిన ఉద్యమ పితామహుడు అప్పారి వెంకటస్వామి అన్నారు. అయన జీవితం నేటి నాయకులకు కార్యకర్తలకు ఆదర్శనీయమన్నారు. సంఘం కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. 18 సంవత్సరాల సర్వీసును త్యాగం చేసి వాలంటరీ రిటర్మెంట్ తీసుకొని సంఘం కోసం పూర్తికాలం కార్యకర్తగా పనిచేశారని గుర్తు చేశారు. ప్రభుత్వ విద్య బలోపేతం కోసం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, సంఘ అభివృద్ధి కోసం కృషి చేసారని, వారి నిబద్ధత, ఆర్థిక క్రమశిక్షణ,నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.ప్రతి ఒక్కరూ అప్పారి గారి ఆశయ సాధనలో ముందుండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే.రవికుమార్, ఎన్ వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు పి.ఉమాదేవి, ఆర్. నర్సింలు, కోశాధికారి వీ భాస్కర్, జిల్లా కార్యదర్శులు మన్యం, కిస్త్య నాయక్, అజయ్, హేమంత్, వేణుగోపాల్, కాదరయ్య, జయంతి, శివరాజు పాల్గొన్నారు.

## వికలాంగుల పునరావస్థ కేంద్రంను సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి వి. రజని.




**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలోని రెహాబిలిటేషన్ సెంటర్ లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వికలాంగులకు మరియూ బుద్ధి మంద్యం గలవారికి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వి. రజని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతిస్థిమితం మరియు బుద్ధి మాంద్యం ఉన్న వారిని చేరదీయాలని కోరారు, అదేవిధంగా ఇటువంటి లక్షణాలు ఉన్న వారికి స్పెషల్ ట్రైన్ టీచర్, స్పీచ్ థెరపీ మరియు సైన్ లాంగ్వేజ్ ద్వారా మాటలు వచ్చేలా ట్రైన్ చేస్తున్నారు. అందరి పిల్లలాగే అంగవైకల్యం కల పిల్లలు కూడా జీవించే హక్కు ఉంది అని ఆమె పేర్కొన్నారు వీరి కొరకు వికలాంగుల చట్టం 2016 ను తీసుకొచ్చారు. వీరికి రైల్లో కానీ బస్సులో కానీ ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని తెలియజేశారు. కోర్టులో కూడా కక్షిదారులు అంగవైకల్యం ఉంటే వారి కోసం వీల్ చైర్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే కక్షిదారులు, సాక్షులు రాలేని పక్షంలో జడ్జి గారు వారిని వీడియో కాల్ లో విచారణ చేస్తారు. దివ్యాంగ్ జన్ రోజ్ గార్ సేతు పథకం మరియు దివ్యాంగు జన్ రోజ్ గార్ కౌశల్ వికాస్ పథకాల ద్వారా దివ్యాంగుల ఉద్యోగాల కోసం ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ఈ పథకంలో 25,000 ఉద్యోగాలు పొందడానికి అవకాశాలు ఉన్నాయి. ఇప్పటివరకు 17,000 మంది రిజిస్టర్డ్ చేసుకున్నారు. ఉద్యోగాల కొరకు 23 కంపెనీస్ రిజిస్టర్ అయి ఉన్నాయి. పి ఎం దక్షయోజన లో రిజిస్ట్రేషన్ తప్పకుండా చేసుకోవాలని తెలియజేశారు. సుధారాణి డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ వికలాంగులకు సంబంధించిన అవకాశాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి ఉత్తరయ్య డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, వెంకన్న అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్, రాంబాబు డి. సి. పి. ఓ మరియు అరుంధతి సూపర్నెంట్ ఆఫ్ డిజబులిటీ పర్సన్స్ మరియు దివ్యాంగులు, లోకదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు చేయూతను అందిస్తాం - ఎస్బిఐ ఫౌండేషన్ ప్రతినిధి భాను



**అచ్చంపేట మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద మహిళలను గుర్తించి వారు ఆర్థికంగా జీవనోపాధి పొందుటకు చేయూతను అందిం చనున్నట్లు ఎస్బిఐ ఫౌండేషన్ ప్రతినిధి భాను తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని సింగారం గ్రామంలో బస్టాండ్ లో మహిళలతో కలిసి గ్రామసభను నిర్వహించి సంస్థ చేపట్టే కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. పాడి పరిశ్రమకు ప్రాధాన్యత కల్పించడంలో భాగంగా మండలంలో దత్తత తీసుకున్న 15 గ్రామాల్లో ఉచితంగా పశు అంబులెన్స్ ఏర్పాటు చేసి డాక్టర్ టెక్నీషియన్లను నియమించి చందాపూర్ సెంటర్ గా త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. గ్రామంలో 30 మంది మహిళలు కోళ్ల పెంపకం, గొర్రెలు, మేకల లబ్ధిదారులను ఎంపికచేసి సబ్సిడీపై అందించి చేయూతను అందిస్తామన్నారు. ఐసిసిఐ ఫౌండేషన్ ప్రతినిధి లింగేశ్వర్, గ్రామ యువకులు జరుపుకునే రవీందర్, నీలం శేఖర్ గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు

## డివైడర్ లైటింగ్ రిపేర్ పనులు పరిశీలన



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** కల్వకురి పట్టణంలోని ప్రధాన రహదారి డివైడర్ లైటింగ్ రిపేర్ పనులను మంగ ళవారం కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పరిశీలించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు పాడైపోయిన లైట్లను తొలగించి నూతన లైట్లను అమరుస్తున్నట్లు ఆనంద్ కుమార్ తెలిపారు, నాణ్యతగా లైట్లు ఉండాలని సూచించారు, ఆయన వెంట నాయకులు జిల్లెల్ల రాములు, దామోదర్ గౌడ్, పుట్ట శేఖర్, శానవాజ్ ఖాన్, ఎజాస్, మసూద్, రమేష్ నాయక్, గోపి నాయక్, రాంరెడ్డి, పులిజాల చంద్రకాంత్, శేఖరప్ప తదితరులు ఉన్నారు.

## లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ : అచ్చంపేట ఆర్డీవో మాధవి



**చారకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని చారకొండ, సిర్సనగండ్ల, కమాల్పూర్ గ్రామాలకు చెందిన 9 మంది కల్యాణలక్ష్మి లబ్దిదారులకు మంజూరైనా చెక్కులను మంగళవారం అచ్చంపేటలో ఆర్డీవో మాధవి పంపిణీ చేశారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శ్రీను, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష డు జమ్మికింది బాల్రాంగౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని జైపాల్, ఎన్ఎస్యూఐ మండల అధ్యక్షుడు గోరటి శివ, సహదేవ్ కళ్యాణ కళ్యాణ లక్ష్మి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరించిన ఎస్పీ



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో విశ్వ బ్రాహ్మణ వేదపండితులచే రూపొందించిన విశ్వావసు నామ తెలుగు నూతన సంవత్సరం ఉగాది సందర్భంగా పంచాంగాన్ని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఆవిష్కరించారు. సమాజ శ్రేయస్సు, ప్రజలను చైతన్య పరిచే ప్రబోధాలు అర్చకుల నుండి రావాలని ఆయన కోరారు. అర్చకులు వల్లించే మంత్రాల యొక్క విశిష్టత, అర్థం తెలియజేసి భక్తులను సన్మార్గం వైపు మళ్లించాలని ఆయన అన్నారు. ఈ తెలుగు ఉగాది నూతన సంవత్సరం జిల్లా ప్రజల జీవితాల్లో మంచి మార్పు తీసుకు రావాలని , అందరికి శుభం జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం వేదపండితులు ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్.ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం జిల్లాఅధ్యక్షుడు నారాయణదాసు గోవర్ధనాచారి, గౌరవాధ్యక్షులు లవకుమారాచారి, హిమవంతాచారి, నరసింహాచారి, బ్రహ్మాచారి, బైరోజు చంద్ర శేఖర్, విరాట్ ఆచారి, శ్రీహరి ఆచారి, విక్రమ్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలి - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్



**మహబూబ్నగర్, మేజర్న్యూస్:** స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేసి డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రా ప్రతాప్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ చాంబర్లో మాదకద్రవ్యాల నిరోధక జిల్లా కమిటీ (యాంటీ నార్కోటిక్)పై ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పాఠశాలలు,జూనియర్, డిగ్రీ కళాశాలలో యా%శీ%టీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఆయా కమిటీల నేతృత్వంలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో గంజాయి సాగు జరుగకుండా, వ్యవసాయ శాఖ అధికారులు,అటవీ శాఖ అధికారులు రెవెన్యూ పోలీసు శాఖ,ఎక్సైజ్ శాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేవలం పోలీసు శాఖ అధికారులే కాకుండా సంబంధిత శాఖల అధికారులు తమ తమ పరిధిలో డ్రగ్స్ నివేదంపై ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ఆయా కార్యక్రమాల వివరాలను తెలియ పర్చాలన్నారు. అన్ని శాఖల అధికారులు మాదకద్రవ్యాల నిషేధంపై క్షేత్రస్థాయిలో నిఘా పెట్టాలని అయన ఆదేశించారు. జిల్లాలో గంజాయి సాగును పూర్తిగా నిషేధించాలన్నారు. మాదకద్రవ్యాల నిషేదిత జిల్లాగా మహబూబ్ నగర్ ను మార్చాలని, అందుకోసం సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం వాల్ పోస్టర్ లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి.రాములు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా .కె.కృష్ణ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం,సి.ఎం. ఓ బాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 5న అచ్చంపేటలో ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ ర్యాలీ

### - ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సొట కాశీం



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని ఎమ్మార్పియిస్ జిల్లా అధ్యక్షులు సొట కాశీం తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్సి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదం పొందిన సందర్భంగా ఏప్రిల్ 5 తేదీన అచ్చంపేట పట్టణంలో ఎమ్మార్పియిస్ ఆధ్వర్యంలో డప్పులతో ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఏప్రిల్ 5న డా బాబు జగ్జీవన్రామ్ జయంతి సందర్భంగా, మాదిగల, ఉప కులాల 30 ఏండ్ల కల నెరవేరిన సందర్భంగా వేల డప్పుల ప్రదర్శనను ప్రతి గ్రామం నుంచి మాదిగలు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి బుక్కపురం మహేష్, ఎమ్మార్పీఎస్ అమ్రాబాద్ మండల అధ్యక్షులు కొయ్యల వెంకటయ్య,ఎమ్మార్పీఎస్ ఉప్పునుంతల మండల అధ్యక్షులు గుద్దటి రాజా మౌళి, ఎమ్మార్పీఎస్ నాయకులు శంకర్, కన్నం సుధాకర్, ఆలేటి బాలరాజు, గద్దల కొండల్, వగ్గు పర్వతాలు, ఇంజమూరి మల్లేష్, ఏకలవ్య, అనిల్,కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు

## పాలమూరు యూనివర్సిటీ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి - పిడిఎస్యు

**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** యు జి సి నూతన నిబంధనల ముసాయిదాను వెనక్కి తీసుకోవాలని మార్చ్ 26న పిడిఎస్యు ఆధ్వర్యంలో పాలమూరు యూనివర్సిటీలో రాష్ట్ర సదస్సును నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా పిడిఎస్యు ఉమ్మడిమహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్ మంగళవారం మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న యుజిసనూతన నిబంధనల ముసాయిదాను వెనక్కి తీసుకోవాలని కారణం ఈ నూతన నిబంధన ముసాయిధ రాష్ట్రా యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా ఉంది కనుక తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎన్ ఈ పి -2020 నూతన విద్యా విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో అమలు చేయబోమని తీర్మానం చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి సంఘం ఎన్నికలు నిర్వహించాలని వెంటనే విద్యాశాఖ మంత్రి నియమించాలని డిమాండ్ చేశారు విద్యార్థులు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్య గత కొంతకాలంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశాల పైన రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన పాలమూరు యూనివర్సిటీ లైబ్రరీ ఆడిటోరియంలో సదస్సు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జిఎన్ శ్రీనివాస్ యాదవ్ ,పాలమూరు యూనివర్సిటీ ఇన్చార్జి రిజిస్టర్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి , పిడి ఎస్ యు జాతీయ కార్యవర్గ సభ్యులు విజయ కన్నా, పిడి ఎస్ యు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎం వెంకట్ రెడ్డి, సాంబా పొలిటికల్ సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ నాగం కుమారస్వామి హాజరవుతుతారన్నారు. విద్యార్థులు మేధావులు ప్రజాస్వామ్యవాదులు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మున్సిపల్ స్వచ్ఛ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : మున్సిపల్ ఆధ్వర్యంలో వినతి




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న స్వచ్ఛ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం రోజు సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ భోగేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు కమిషనర్ కు తెలియజేసారు. గత మూడు నాలుగు సంవత్సరాలుగా చెట్టా సేకరించే ఆటో డ్రైవర్లుగా,పార్కు ,డివైడర్ మొక్కల సంరక్షణ కార్మికులుగా పనిచేస్తున్న 20 మంది స్వచ్ఛ కార్మికులకు కనీస వేతనం కాంట్రాక్టర్ చెల్లించడం లేదని, పీఎఫ్ అమౌంటు కార్మికుల ఖాతాల్లో రెగ్యులర్గా జమ చేయట్లేదని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు .మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంటాక్ట్ ,ఔట్సోర్సింగ్ కార్మికుల వలె స్వచ్ఛ కార్మికుల కూడా యూనిఫార్మ్ సబ్బు నూనెలు తదితర ప్రభుత్వ నుండి అందే సౌకర్యాలను అందించాలని కోరారు. మరణించిన కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికునికి కుటుంబంలో వారసులు లేనిచో ఆ స్థానంలో బయటి వారికి ఇవ్వకుండా స్వచ్ఛ కార్మికులకు అవకాశం కల్పించాలని, స్వచ్ఛ కార్మికులకు సొసైటీలను ఏర్పాటు చేసి థర్డ్ పార్టీ కాంట్రాక్టర్ నుండి విముక్తి కల్పించాలని కోరారు. తన పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని తన పరిధిలో లేని సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకొని పోతానని కమిషనర్ తెలియజేశారని వారు తెలిపారు. ఈ వినతిపత్రం అందజేసిన వారిలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మున్సిపల్ కోశాధికారి కే సాయిలు స్వచ్ఛ కార్మికులు బాలు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## సిర్సనగండ్ల దేవాలయంలో కొబ్బరి చిప్పలు,తలనీలాలకు వేలం పాట

### - కొబ్బరికాయల వేలం వాయిదా, ఆలయ చైర్మన్ దేరం రామశర్మ



**చారకొండ: మేజర్ న్యూస్** శ్రీరామ నవమిని పురస్కరించుకొని మండలంలోని సిర్సనగండ్ల సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఏప్రిల్ 5 నుంచి జరిగే బ్రహ్మోత్సవాల్లో సభాగంగా ఆలయ చైర్మన్ దేరం రామశర్మ, ఆలయ ఈవో స్వర్గం ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆలయ ఆవరణంలో మంగళవారం కొబ్బరి కాయలు, కొబ్బరి చిప్పలు, తలనీలాలకు వేలం పాట నిర్వహించారు. కొబ్బరికాయాలకు సరైన వేలం రాకపపోవడంతో కొబ్బరికాయాలకు వేలం వాయిదా వేసినట్లు ఆలయ చైర్మన్ దేరం రామశర్మ తెలిపారు. తిరిగి ఈనెల 27న కొబ్బరికాయల వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొబ్బరి చిప్పలకు నల్గొండ జిల్లా హాలియా మండల కేంద్రానికి చెందిన సాంబశివుడు రూ. 2,01,000 తలనీలాలు నాగర్కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన మల్లికార్జున్ రూ. 1,19,000 వేలం పాటలో దక్కించుకున్నారని ఆలయ చైర్మన్ దేరం రామశర్మ తెలిపారు.

## జాతీయస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు జే.సురేష్



**మహబూబ్ నగర్ స్పోర్ట్స్ మేజర్ న్యూస్:** ఈనెల 27 నుండి 30 తేదీ వరకు బీహార్ రాష్ట్రంలోని గాయ జిల్లాలో జరిగే 34వ జాతీయస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ బాల బాలికల ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ కబడ్డీ బాలుర జట్టుకు మహబూబ్ నగర్ జిల్లా అడ్డాకల్ మండల తిమ్మాయిపల్లి తండా కు చెందిన జె.సురేష్ ఎంపికైనట్లు మహబూబ్ నగర్ జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బి.శాంతి కుమార్ ఈ. కురుమూర్తి గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో బాలుర విభాగంలో జె సురేష్ క్రీడా నైపుణ్యాలను కనబర్చి తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ బాలుర జట్టులో స్థానాన్ని దక్కించుకున్నారని తెలిపారు. జిల్లా నుండి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి పోటీలలో రాణించడం నూతన క్రీడా కారులను ప్రోత్సాహం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కబడ్డీ సంఘం ఉపాధ్యక్షులు టి. శ్రీధర్ రెడ్డి, మహబూబ్ నగర్ జిల్లా కబడ్డీ సంఘం సభ్యులు ఆర్. దామోదర్ రెడ్డి, ఆర్. బాలరాజ్, పాపారాయుడు, గణేష్ నాయుడు, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు, తదితరులు అభినందించారు.

## సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా




**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండలంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం కే వీ పీఎస్, ఎస్ఎఫ్ఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అడ్డాకుల తహసీల్దార్ కార్యాలయం ముందర ధర్నా నిర్వహించారు. మండల పరిధిలోని బలీద్ పల్లి ఎస్సీ కాలనీలో వీధిలైట్లు లేవని, గుడిబండ, తిమ్మాయపల్లిలో దళితుల భూములను ఆక్రమించుకున్నారని, మండలంలోని ఎస్సీ కాలనీలో సీ సీ రోడ్లు నిర్మించాలని తదితర సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ కు అందజేశారు. కార్యక్రమంలో మండల కేవీపిఎస్ కార్యదర్శి బాలరాజు, అధ్యక్షుడు ప్రసాద్ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ప్రశాంత్, నాగవర్ధన్, ఆంజనేయులు, నరసింహ కుమార్, నరేందర్, నాగరాజు, రాజేష్, శ్రీకాంత్ లు పాల్గొన్నారు

## శక్తి పీఠం ఆధ్వర్యములో చలివేంద్రం ప్రారంభం




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని శక్తి పీఠం శ్రీసంత్ మత మాల మహా సంస్థానం ఆధ్వర్యములో మంగళవారము రోజున శక్తి పీఠం వ్యవస్థాపకులు పూజ్యశ్రీ డా. స్వామి శాంతానంద పురోహిత్ ఆధ్వర్యంలో శక్తి పీఠం పూజా కార్యక్రమాలు నిర్వహించి చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి శక్తి పీఠం వ్యవస్థాపకులు స్వామి శాంతానందు పురోహిత్ మాట్లాడుతూ వేసవికాలం ఎండ తీవ్రత నానాటికీ పెరుగుతుండటం చేత బాటసారులు దాహార్తిని తీర్చడానికి సామాజిక బాధ్యత వహిస్తూ శ్రీ సంత్ మత మూల మహా సంస్థానం శక్తి పీఠం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా చలివేంద్రం ప్రారంభించడం జరిగింది ఇట్టి శక్తి పీఠం చలివేంద్రం సేవలను బాటసారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు రుద్ర సముద్రం రాములు, నడిమింటి మురళీధర్, యాదగిరి నారాయణ రెడ్డి, దేశాయి మదన్ మోహన్ రెడ్డి, ఉట్కూర్ విశ్వావసు పురోహిత్ అగ్నిహోత్రి పాల్గొనడం జరిగింది

## కరాటేలో శిక్షణతో భవితకు రక్షణ : రామాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పూజారి భాస్కర్



**లింగాల, మేజర్ న్యూస్:** ఆత్మరక్షణ క్రీడైన కరాటే లో శిక్షణతో భవితకు రక్షణగా ఉంటుందని శ్రీ కోదండ రామస్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పూజారి భాస్కర్ అన్నారు. మంగళవారం లింగాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో 15 ఏళ్ల అనుభవంతో గత కొన్నేళ్ల నుండి అచ్చంపేట నియోజకవర్గంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు కరాటే లో శిక్షణ ఇస్తున్న బ్లాక్ బెల్ట్ మాస్టారు ముఖేష్ నేతృత్వంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన నిహోన్ షోడోకాన్ స్పోర్ట్స్ కరాటే ఆర్గనైజేషన్ ఇండియా ఆధ్వర్యంలో ఏఆర్ స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీచే కరాటే కిక్ బాక్సింగ్ తో పాటు జోడో వేసవి శిక్షణ తరగతుల ప్రచార సామాగ్రిని విడుదల చేశారు. ఇప్పటికే కరాటేలో శిక్షణ పొందుతున్న చిన్నారుల కరాటే విన్యాసాల ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు విద్యతో పాటు కరాటే, యోగా వంటివి చాలా అవసరమని వాటిలో శిక్షణ తీసుకొని రాణించాలని అన్నారు. తమను తాము కాపాడుకునేందుకు కరాటే ఎంతో దోహదపడుతుందని అన్నారు. ముఖ్యంగా బాలికలకు వివిధ అంశాల్లో ఎదురయ్యే ఘటనలపై ఆత్మరక్షణకై మెలుకువలు నిర్మిస్తారని అన్నారు. బాలికల్లో మనోధైర్యం పెరుగుతుందని ఎలాంటి ఘటనలు ఎదురైనా ఎదుర్కొంటామని ధీమా వస్తుందని అన్నారు. చిన్నప్పటినుండి కరాటే నేర్చుకుంటే సులభంగా వంట పడుతుందని అన్నారు. ఆత్మరక్షణ విద్య వల్ల ఆత్మవిశ్వాస పెరుగుతుందని, ప్రపంచంతో పోటీపడి గెలవగలవనే ధీమా కలుగుతుందన్నారు. శరీర దారుఢ్యంతో పాటు మానసిక వికాసం కలుగుతుందని అన్నారు. సానుకూల దృక్పథాన్ని పెంపొందించడానికి ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. ప్రమాదకర సందర్భాల్లో నుంచి ఎలా తప్పించుకోవాలో తెలుస్తుందన్నారు. రెగ్యులర్గా సాధన చేయడంతో ఆలోచించే సామర్థ్యం పెరుగుతుందన్నారు. మారుముల గిరిజన ప్రాంతమైన లింగాల మండల కేంద్రంలో విద్యార్థులు,యువకుల కోసం నిర్వహించే 45 రోజుల వేసవి కరాటే శిక్షణ శిబిరాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. వేసవి శిక్షణ శిబిరం ముగింపు వేడుకల్లో నిహోన్ షోడోకాన్ స్పోర్ట్స్ కరాటే ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియాచే గుర్తింపు పొందిన ఏఆర్ స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ద్వారా కరాటేలో వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచిన వారికి బెల్టులు, పథకాలు,గుర్తింపు పత్రాలు అందజేయనున్నట్లు బ్లాక్ బెల్ట్ మాస్టర్ ముఖేష్ తెలిపారు. వివరాలకు 7780301534 నంబరుకు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముక్తార్, శంకర్, నిరంజన చారి, మల్లాచారి, బుడ్డయ్య, స్వామి, నసీర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కోతలను అరికట్టాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా





**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండలం పరిధిలోని సవాయిగుడెం, పెద్దగుడెం, తాండ, పెద్దగుడెం గ్రామాల పరిధిలోని వ్యవసాయ పొలాల రైతులు టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాచహళ్లి సబ్ స్టేషన్ దగ్గర ధర్నా నిర్వహించారు. విద్యుత్ కోతలు ఎత్తివేయాలని ఏ ఈ చంద్రశేఖర్ కు వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గత కొంతకాలంగా వ్యవసాయ పంటలకు విద్యుత్తు సరఫరాలో తీవ్ర అంతరాయం కలిగి రైతుల పంటలకు నీరు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గతంలో రోజు మొత్తం వ్యవసాయ పొలాలకు నిరంతర విద్యుత్ సరఫరా జరిగేదని కానీ ప్రస్తుతం పంటలు కంకిపట్టే స్థితిలో ఉండగా విద్యుత్ పూర్తిగా సరఫరా కానందున పంటకు సరిపోయినన్ని నీరు అందక కంకి ఎండిపోయి పంట ఎండిపోయే ప్రమాదంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతరం విద్యుత్ సరఫరా కాకుండా విడతల వారీగా సాయంత్రం 6 గంటలకు సరఫరా నిలిపివేసి మధ్య రాత్రి 2 గంటలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తున్నారని మధ్య రాత్రి పంట పొలాలకు వెళ్లే సమయంలో రైతులు విషపురుగుల బారిన పడుతున్నారని కొంత సమయము సింగిల్ ఫేస్ లో విద్యుత్ సరఫరా చేస్తుండడంతో రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారు అన్నారు. రాత్రి వేళలో కాకుండా ఉదయం పూట విద్యుత్ సరఫరా చేసి పంటలను కాపాడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాణిక్యం , సుగుర్ రాము మాజీ ఎంపీటీసీ ధర్మ నాయక్ మాజీ సర్పంచ్, నాగపురి కొండయ్య, రైతులు పాల్గొన్నారు.

## పీయూ అధ్యాపకురాలికి పిహెచ్డి అవార్డు



**మహబూబ్ నగర్ పియూ మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీలో పిజి కాలేజీలో పర్యావరణ శాస్త్ర విభాగంలో అధ్యాపకురాలిగా పనిచేస్తున్న గాడ్మూర్ జయరాజ్ కోమల్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీహెచ్డీ పట్టా అందుకున్నారని మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. డాక్టర్ సైదా అజీమ్ ఉన్నిసా పర్యవేక్షణలో ఓయూలో హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో కారంపొడిని కల్తీ ఏ విధంగా తయారు చేస్తున్నారు అనే అంశంపై పీహెచ్డీ పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్ డాక్టర్ కోమల్ ను అభినందిస్తూ ఈ రోజుల్లో ప్రతి ఆహార పదార్థాలను కల్తీ చేస్తున్నారని, తద్వారా భవిష్యత్తు తరాలు నష్టపోతున్నాయని, కారంపొడిలో చెక్క పౌడర్, చాక్ పీస్ పౌడర్, కలరింగ్ ఏజెంట్స్ కలపడం మూలంగా కల్తీ అధికంగా జరిగి ప్రజల ఆరోగ్యం పైన పెను దుష్ప్రభావం చూపుతుందని, ఆహార పదార్థాలు కల్తీ కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. గాడ్మూర్ జయరాజ్ కోమల్ తల్లిదండ్రులు జయరాజ్ ,సురభి వాని, సుభాష్ నగర్ మహబూబ్నగర్ పట్టణం. ఎస్ఎస్సి మోడల్ – హై స్కూల్, ఇంటర్ న్యూ విజన్ జూనియర్ కాలేజీలో డిగ్రీ, వివేకానంద డిగ్రీ కాలేజీలో, పీజీ పీహెచ్డీ ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేశారు . 2018లో సెట్/నెట్ లో సాధించడం ద్వారా పీహెచ్డీ లో అడ్మిషన్ పొందారు. ఈ సందర్భంగా డాక్టర్ కోమల్ మాట్లాడుతూ ,ఆమె నాన్నగారు విశ్రాంత ఉపాధ్యాయుడు, మేనమామ ప్రవీణ్ కుమార్ (%చీ+జ% శాస్త్రవేత్త,మేనమామ ప్రసన్న కుమార్ ల స్ఫూర్తితో పిహెచ్డి పూర్తి చేశానని, పీయూ లో ఉపకులపతి ఆచార్య శ్రీనివాస్ ,ఇన్చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి,డీన్ ప్రొఫెసర్ జయపాల్ రెడ్డి,డా జె కె పుష్పలత పీహెచ్డీ ఎంతగానో సహకరించారని అన్నారు . ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవికాంత్ ,డాక్టర్ జ్ఞానేశ్వర్ ,డాక్టర్ ఈశ్వర్ కుమార్ ,డా సోమేశ్వర్ ,డాక్టర్ వెంకటేశ్వర్, పిఆర్ఓ డాక్టర్ రవికుమార్ డాక్టర్ కోమల్ ను అభినందించారు.

## క్రీడాకారులకు జెర్సీలను పంపిణి చేసిన మాజీ ఎంపీటీసీ కిషన్ రావు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉల్లిగుండం గ్రామంలో క్రీడాకారులకు బీ ఆర్ ఎస్ మండల సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ కిషన్ రావు మంగళవారం గ్రామ యువ క్రీడాకారులకు జెర్సీ లను పంపిణి చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువకులకు ఎంతో ఉపయోగకరమైన వని క్రీడలతో మానసిక ఆరోగ్యనికి ఎంతో అవసరమన్నారు కార్యక్రమంలో గ్రామ యువకులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు

## వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి -ఎంపీడీఓ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మరికల్, పుర్సంపల్లి గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను, రుద్రారంలో పశువుల త్రాగునీటి కోసం ఏర్పాటుచేసిన నీటి తొట్టిని, పుర్సంపల్లిలో మల్బరీతోటను మంగళ వారం క్షేత్రస్థాయిలో ఎంపీడీవో జయరాం నాయక్ పరిశీలి ంచారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధి హామీ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎండలో ఎక్కువ సేపు పనిచేసిన,తిరిగిన డీహైడ్రేషన్ కలిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని,వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం వల్ల వడదెబ్బ,డీహైడ్రేషన్ వంటి సమస్యలను నివారించొచ్చని,ఉపాధి హామీ పని ఉదయం వేళలో మాత్రమే నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ భద్రూ నాయక్,ఏపీవో జ్యోతి,టీఏ హనుమాన్ సింగ్,ఎఫ్ఏ అశ్విన్, మల్బరీ తోట రైతు గోపాల్,ఉపాధి హామీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానంతోనే మానసిక ప్రశాంతత



**నారాయణపేటటౌన్ మేజర్ న్యూస్:** ధ్యానం తోనే మానసిక ప్రశాంతతతో పాటు మానసిక నిశ్చలత పొందవచ్చునని ప్రతిఒక్కరు ధ్యానం చేయడం అలవార్చుకోవాలని ప్రముఖ జనరల్ ఫిజి షియన్ గందె కార్తీక్ కుమార్ ఇండియాన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చేర్మెన్ కె సుదర్శన్ రెడ్డి అన్నారు మంగళవారం హార్ట్ ఫుల్ నెస్ సంస్థ మరియు శ్రీ రామ చంద్ర మిషన్ ఆధ్వర్యంలో కృష్ణ గోకులం పాఠశాలలో నిర్వాహకులు గద్దె ఆంజనేయులు పర్యవేక్షణలో నిర్వహించిన ఉచితంగా ధ్యాన శిభిరంలో 150 మంది పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అమ్మపల్లి శిరీష చెన్నారెడ్డి ల్యాబ్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

## మిడ్జిల్ జామ మజీద్ దే హుసేనిలో ఇఫ్తార్ విందు

- మిడ్జిల్ ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు
- కాంగ్రెస్ మండల అధ్యక్షులు తంగేళ్ల అల్వాల్ రెడ్డి, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండలం కేంద్రంలోని జామ మజీద్ దే హుసేని నందు రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని గత 24 రోజులు గా ఉపవాసం ఉన్నవారికి జామ మజీద్ దే హుసేని సదర్ యండి జహంగీర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ముస్లిం సోదరులకు ఇచ్చారు. ఈ సందర్భంగా అతిథులు ఎసై శివ నాగేశ్వర్ నాయుడు మాట్లాడుతూ రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లింలు, ముస్లిమేతరులు అందరూ సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని , ఆ అల్లా అందరినీ కాపాడాలని కోరుకుంటూ ప్రార్థనలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డ్ నెంబర్లు హాజరయ్యారు. ముస్లిం సోదరులకు రంజాన్ ఉపవాస దీక్ష పరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# మహమ్మదాబాద్ మండలంలో పర్యటించిన కలెక్టర్

- నంచర్లలో ప్రభుత్వ జడ్.పి.పాఠశాల తనిఖీ - మెనూ పాటించక పోవడంతో ఆగ్రహం, మెనూ ప్రకారం అందించాలి
- తహశీల్దార్ కార్యాలయం లో అధికారులతో త్రాగు నీరు సరఫరా,సాగు,పంటల పై సమీక్ష.





**మహమ్మదాబాద్ మేజర్న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం లో మెనూ ప్రకారం కూరగాయలు, భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం మహమ్మదాబాద్ మండలంలో కలెక్టర్ పర్యటించారు.మండలం లో నంచర్ల లో ప్రభుత్వ జడ్.పి.ఉన్నత పాఠశాల తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనం పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు.మధ్యాహ్న భోజనం లో మెనూ పాటించక పోవడం తో మధ్యాహ్న బోజన నిర్వాహకులు,ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం లో మెనూ ప్రకారం ఆకుకూరలు,కాయ గూరలు,గుడ్డు అందించాలని ఆదేశించారు. పాఠశాలలో ఎఫ్.ఎల్. ఎన్. ఏ. ఐ .ఆధారిత కంప్యూటర్ సిస్టం,ల్యాబ్ పరిశీలించారు. ఎఫ్.ఎల్. ఎన్. ఏ. ఐ .ఆధారిత కంప్యూటర్ సిస్టం ద్వారా మహమ్మదాబాద్ మండలం లో నంచర్ల,గాధిర్యాల లోని పాఠశాలల్లో రెండు చోట్ల ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వెనుక బడిన విద్యార్థులకు ఎఫ్.ఎల్. ఎన్. ఏ. ఐ ఆధారిత కంప్యూటర్ సిస్టం ద్వారా బోధన చేసి వారి ప్రగతి పరిశీలించాలని అన్నారు..9 వ తరగతి గది లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు..పాఠశాలల్లో బోధన,సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తమ లక్ష్యం మేరకు చదివి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. త్రాగు నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి మహమ్మదాబాద్ తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ,మిషన్ భగీరథ,ఇరిగేషన్,వ్యవసాయ శాఖ అధికారులతో త్రాగు నీరు సరఫరా, సాగు నీరు, పంటల సాగు పై సమీక్షించారు. సంగాయ పల్లి,ధర్మాపూర్ గ్రామాల్లో త్రాగు నీరు సరిపడా సరఫరా,సాగు నీరు,పంటల సాగు పై సమీక్షించారు. సంగాయ పల్లి,ధర్మాపూర్ గ్రామాల్లో త్రాగు నీరు సరిపడా సరఫరాలో సమస్య ఉన్నట్లు తెలిపారు.త్రాగు నీటి సమస్య ను పరిష్కరించేందుకు వెంటనే ప్రతి పాదనలు సమర్పించాలని ఆమె ఆదేశించారు. మండలం లో పంటల సాగు, వరి పంట పై సమీక్షించారు.బోరు బావుల నీటి సాగు తో వేసిన వరి పంట భూ గర్భ జలాలు ఇంకి సుమారు 140 ఎకరాల్లో ఎండినట్లు అధికారులు తెలిపారు. వ్యవసాయ అధికారులు రైతులకు సరైన సలహాలు అందించి కలిగించాలని,అన్నారు. అక్కడే పక్కనే ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశా లలో ఇంటర్ మొదటి సంవత్సరం పూర్తి కావచ్చి రెండవ తరగతి కి కావల్సిన వసతి గురించి కలెక్టర్ కు వివరించారు .రెండవ సంవత్సరం తరగతుల నిర్వహణ తహశీల్దార్ కార్యాలయం లో తాత్కాలికంగానిర్వహించి తహశీల్దార్ కార్యాలయం ను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు తరలించేందుకు అధికారులతో చర్చించినారు.ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు 1,2,ఎం.పి.డి. ఓ కార్యాలయం పరిశీలించి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఒక పాఠశాల రెండవ ప్రాథమిక పాఠశాలకు తరలించి తహశీల్దార్ కార్యాలయంను ఒక ప్రాథమిక పాఠశాలకు షిఫ్ట్ చేసేందుకు అవకాశాలు పరిశీలించి ప్రతిపాదనలు పంపాలని అన్నారు కలెక్టర్ వెంట తహశీల్దార్ తిరుపతయ్య,ఎం.పి.డి. ఓ నరేందర్ రెడ్డి,నంచర్ల ప్రభుత్వ జడ్.పి.ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# గిరిజన మినీ గురుకులాల లక్ష్యాన్ని నెరవేర్చాలి

- బాలిక అక్షరాస్యత పెంపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి - గిరిజన గురుకులాల ఉమ్మడి జిల్లా ఆర్ సి ఓ కళ్యాణి





**లింగాల, మేజర్ న్యూస్:** అన్ని రంగాలలో వెను కబడి ఉన్న గిరిజనులలో బాలి కల అక్షరాస్యత శాతం పెంపు కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 2000 సంవత్సరంలో నెలకొల్పిన గిరిజన బాలికల మినీ గురుకులాల లక్ష్యాన్ని నెరవేర్చాడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ గురుకులాల ఆర్ సి ఓ కళ్యాణి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన లింగాలలోని గిరిజన మినీ గురుకులం ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవంతో పాటు 25 వ సంవత్సర వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆర్ సి ఓ కళ్యాణి జ్యోతి ప్రజ్వలన చేసి సంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెనకబాటుతనానికి నిరక్షరాస్యతే కారణమని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల వివక్షత కనబడకుండా అబ్బాయిలతో పాటు అమ్మాయిలను సమదృష్టితో చూస్తూ చదివించాలని సూచించారు. బాలిక విద్యకు ప్రభుత్వం చేయూతనందిస్తూ గత 25 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన మినీ గురుకలాలో చదువుకున్న బాలికలు నేడు అనేక రంగాలలో రాణిస్తూ ఉన్నత స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు. కాబట్టి అమ్మాయిలను పాఠశాలను పంపించి వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలని కోరారు. గురుకులాలలో మౌలిక వసతులను కల్పించి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. చిన్నతనంలోనే సేవా దృక్పథాన్ని అలవర్చుకోవడానికి నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి స్వయం పరిపాలన దినోత్సవం ఉపయోగపడుతుందన్నారు. పిల్లలలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి సాంస్కృతిక కార్యక్రమాలు దోహదపడుతాయని అన్నారు. పిల్లల్లోఅభిరుచి ఉన్న రంగంలో రాణించే విధంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి తోపాటు ఉపాధ్యాయినీలను అభినందించారు. ప్రతిభ కనబరిచిన బాలికలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, వరలక్ష్మి ,నీలావతి, శ్యామల, రాధ, బాలమణి ,దేవి ,సునీత తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బిడ్డ జాతీయస్థాయిలో కెప్టెన్ గా ఎదగడం లంబాడి జాతికి గర్వకరణం

- బంజారా యువసేన రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్ నాయక్, కిషన్ నాయక్



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామం పిల్లి గుండ్ల తాండకు చెందిన నిరుపేద కుటుంబంతో జీవనోపాధి కొనసాగిస్తున్న ఇస్లావత్ రెడ్యానాయక్ ఇస్లావత్ జ్యోతి దంపతులకు ఒక కుమార్తె ఇద్దరు కుమారులు కలరు. కుమార్తె ఇస్లావత్ అనూష బీహార్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి సబ్ జూనియర్ నేషనల్ కబడ్డీ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ కు తెలంగాణ జట్టుకు కెప్టెన్ గా మన వనపర్తి జిల్లా గిరిజన బిడ్డ ఎంపిక కావడం జరిగింది. ఇస్లావత్ అనూష జాతీయ సైజ్ సబ్ జూనియర్ నేషనల్ కబడ్డీ టోర్నమెంట్ కు తెలంగాణ కెప్టెన్ గా ఎంపిక కావడం పట్ల వెంకటేష్ నాయక్, కిషన్ నాయక్ లు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిరుపేద కుటుంబంతో జీవనోపాధి కొనసాగిస్తున్న ఇస్లావత్ రెడ్యా నాయక్ కు ఒక కూతురు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇస్లావత్ రెడ్యా నాయక్ కుమార్తె ఇస్లావత్ అనూష మహబూబ్నగర్ గురుకుల ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో 9వ తరగతి చదువుతుంది. చిన్నతనం నుండి చురుగ్గా ఆట పోటీలలో పాల్గొనడంతో ఇస్లావత్ అనూష ప్రోత్సాహాన్ని గుర్తించి పాఠశాల ఉపాధ్యాయులు కబడి ఛాంపియన్షిప్ కు ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా గత నెల వికారాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో ఉత్తమ ప్రదర్శన ఇవ్వడంతో ఇస్లావత్ అనూష జాతీయ చెట్టుకు ఎంపిక కావడం జరిగిందని వారు తెలిపారు. జాతీయ స్థాయిలో మన వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కుటుంబ సభ్యులు, వనపర్తి ప్రాంత ప్రజలు, బంజారా యువసేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేష్ నాయక్, పెద్దమందడి మండల బిజెపి ఉపాధ్యక్షుడు కిషన్ నాయకులు అభినందించారు.

## యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### -జడ్చర్ల అసెంబ్లీ పిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ పసుల శివ



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రాష్ట్రంలోని ఐదు లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువతీ ,యువకుల కోసం ప్రవేశపెట్టిన యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్చర్ల నియోజకవర్గ పిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ పసల శివ తెలిపారు. సందర్భంగా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. చిన్న మధ్యధరతి కుటుంబాలకు ఈ యొక్క పథకం ఎంతగానో ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. ఈ యొక్క పథకం ఏప్రిల్ 4 వరకు ఇంటర్నెట్ సెంటర్ల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ఆశ వర్కర్ల సమస్యలను డిమాండ్లను పరిష్కరించాలంటూ నల్ల బ్యాడ్జీలతో నిరసన




**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ముందు. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్నటువంటి ఆశ వర్కర్ల ధర్నా నిరసన కార్యక్రమంలో భాగంగా గత సోమవారం రోజు చలో హైదరాబాద్ ధర్నా కార్యక్రమంలో ఆశ వర్కర్ల అక్రమంగా అరెస్టులు చేసి నిర్బంధించడం జరిగింది అని కావున దానికి ఈరోజు నల్ల బ్యాడ్జీలతో ఆశ వర్కర్ల సమస్యలు డిమాండ్లను పరిష్కరించాలంటూ నిరసన ధర్నా చేపట్టామని. మండల ఆశా వర్కర్లు తెలియజేశారు. మా యొక్క ఆశ వర్కర్ల డిమాండ్. ఫిక్సుడు వేతనం 18.వేల. రూపాయలు ఇవ్వాలని. పిఎఫ్ ఈఐఎస్ సౌకర్యం కల్పించాలని. ఆశ వర్కర్లకు అదనపు వర్కు ఆన్లైన్ వర్కు. చేయించరాదు అని. మా యొక్క ఆశవర్లకు సంబంధించి జాబ్ చాట్ విడుదల చేయాలని. ప్రమాద బీమా. మరియు. విధులు నిర్వహిస్తుండగా. చనిపోయిన ఆశ వర్కర్ కు 50 లక్షల రూపాయలు ఇవ్వాలని.. మండల ఆశ వర్కర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## వివోఏల అక్రమ అరెస్టులను ఖండించండి -సిఐటియు




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** వివోఏలకు ప్రభుత్వ హామీ మేరకు కనీసం వేతనం 20వేల రూపాయలు ఇవ్వాలని సెర్ప్ ఉద్యో గులుగా గుర్తించాలని, పిఎఫ్ ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకర్యం కల్పించాలని ,ప్రతినెల ఒకటో తారీఖ్ న వేతనాలు ఇవ్వాలని నేడు చలో హైదరాబాద్ బయలుదేరుతున్న నారాయణపేట మండల వివో ఏ లను మరియు జిల్లా వ్యాప్తంగా ఉన్న వివోఏలను ప్రభుత్వం పోలీసుల చేత అక్రమంగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచడం దారుణమని సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం విమర్శించారు. వివోఏ ఇళ్లకు వెళ్లి పోలీసులు తెల్లవారుజామున అక్రమంగా ఆరెస్తూ చేసారని విమర్శించారు. రాములు, వెంకటయ్య, అనిత, నర్సింహా తదితర వివోఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మహిళలను సామాజికంగా ఆర్థికంగా ఎదిగేందుకు ఎంతో సహకరిస్తున్న వివో ఏళ్లకు కనీస వేతనం అందించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు.

## న్యాయవాదిపై దాడి చేసిన హంతకుడిని కఠినంగా శిక్షించాలి

### - విధులను బహిష్కరించి నిరసన తెలిపిన న్యాయవాదులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రాష్ట్ర రాజధాని హైదరాబాదులో సోమవారం పట్టపగలు న్యాయవాది ఇజ్రాయిల్ ను కత్తితో పొడిచి చంపడం దుర్మార్గ చర్య అని, హంతకుడిని కఠినంగా శిక్షించాలని కల్వకుర్తి న్యాయవాదులు డిమాండ్ చేశారు. మంగళవారం కోర్టు విధులను బహిష్కరించి కోర్టు ఆవరణలో న్యాయవాదులు నల్లబ్యాడ్జీలు ధరించి హంతకుడికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదులపై దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు, కఠినమైన చట్టాలు లేకపోవడం వలన న్యాయవాదులపై నిరంతర దాడులు, హత్యలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు, న్యాయవాదులపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చట్టాలు తేవాలని కల్వకుర్తి న్యాయవాదులు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వి, వెంకట్ రెడ్డి, జె లక్ష్మీనారాయణ, జి, వెంకట్ గౌడ్, కృష్ణయ్య, బి అమరేందర్, భాస్కర్ రెడ్డి, ఎముక జంగయ్య, లక్ష్మణ్ రాజ్, జమీల్ అహ్మద్, నరేందర్ రెడ్డి, రామ్ గోపాల్, కోట్ర మల్లేష్, నాగరాజ్, ముకురాల మల్లేష్, శ్రీకాంత్, శివకుమార్, ప్రశాంత్, ఆంజనేయులు, శ్రీను, సత్యం తదితరులు ఉన్నారు.

## న్యాయవాదిని హత్య చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలి

### - న్యాయ వాదులకు రక్షణ కల్పించాలి - నిరసన కార్యక్రమంలో న్యాయ వాదుల డిమాండ్



**పాలమూరు మేజర్ న్యూస్:** రంగారెడ్డి జిల్లాలో న్యాయవాది ఎర్ర బాబు ఇజ్రాయెల్ ను హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. మంగళవారం న్యాయ వాదులు విధులు భహిస్కరించి జిల్లా కోర్టు ప్రాంగణం నుండి తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీ గా వచ్చి నిరసన తెలిపారు. న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని నినదించారు.రాష్ట్రంలో న్యాయవాదుల హత్యలు రోజురోజుకు కొనసాగుతున్నాయని ఇటువంటి హత్యలను ప్రభుత్వం నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అపధర్మ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే చాలా చోట్ల న్యాయవాదులపై ప్రత్యక్ష దాడులు హత్యలు చేయడం బాధాకరమన్నారు.మాజీ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు చంద్రమౌళి అనిల్ కుమార్ అనంతరెడ్డి మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టని వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేశారు.రక్షణ చట్టం రావడమే కాకుండా న్యాయవాదులపై జరిగిన దాడులను ఫాస్ట్ ట్రాక్ కోర్టులు చే విచారించాలని అలాగే నిందితులకు కఠిన శిక్ష పడేలా చూడాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వాలు కళ్ళు తెరిచి న్యాయవాదుల సమస్యల పట్ల శ్రద్ధ చూపాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా రోజురోజుకు న్యాయవాదులపై పెరుగుతున్నటువంటి దాడులు నేపథ్యంలో న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ కూడా కల్పించాలని వారు కోరారు. కార్యక్రమంలో న్యాయవాదులు రవికుమార్ యాదవ్,పుట్టపాక రఘుపతి, నరేంద్ర గౌడ్,కాంతారెడ్డి,ఎన్ పీ వెంకటేష్,జాకీర్ హుస్సేన్, ఉమామహేశ్వరి, జ్యోతి, రాజేంద్ర కుమార్ పాల్గొన్నారు.

## ఆశాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరి నశించాలి

### - సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్



**మక్తల్ మేజర్ న్యూస్** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఈనెల 24న కమిషనరేట్ ముందు ధర్నా కార్యక్రమానికి వెళ్లిన ఆశాలపట్ల నిర్బంధాన్ని ప్రయోగించడం కాకుండా అనేకమంది గాయాల పాలయ్యారు. ఆశాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరాజు కర్ని పి హెచ్ సి అధ్యక్షురాలు గోవిందమ్మ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఆశాలపట్ల నిర్లక్ష్య వైఖరిని విడనాడి వాళ్ల సమస్యల పరిష్కారం కొరకు ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ఆశాలు కొత్తగా ఏమీ కోరడం లేదని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్ అయిదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం ఆశాల సమస్యలకు ముందుకు రాకపోతే ఉద్యమం మరింత అద్భుతంగా మారే అవకాశం ఉందని అనంతర పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల నాయకురాలు యశోద, సుజాత, అమీనా బేగం, ఇందిరా,మాట్లాడుపోరాటాల్లో మేము భాగస్వామి అవుతామని తెలియజేశారు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పరాదని వేతనాలు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో. వెంకటమ్మ, అనురాధ, అనిత, లక్ష్మి, పార్వతమ్మ, రక్షిత బేగం, సంతోష,రేణుక,పద్మ,, సావిత్రమ్మ , బాలమ్మ, పద్మ, అనురాధ,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆశలపై నియంతృత్వంగా వ్యవహరించిన రాష్ట్ర ప్రభుత్వం

### - గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్

### - ఆశాలపై రాష్ట్ర ప్రభుత్వ దమన కాండను నిరసిస్తూ నిరసన, రాస్తారోకో



**లింగాల, మేజర్ న్యూస్:** ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆశాలపై నియంతృత్వంగా వ్యవహరించినని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్ అన్నారు. ఆశాలపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును ఖండిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో లింగాల మండల కేంద్రంలో ఏకలవ్య విగ్రహం ముందు మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్, ఆశ వర్కర్ యూనియన్ మండల కార్యదర్శి హరిత మాట్లాడుతూ ఆశా వర్కర్ల హక్కుల కోసం సోమవారం హైదరాబాద్ వెళ్లిన మహిళలని చూడకుండా అక్రమంగా అరెస్టు చేసి, పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం అప్రజా స్వామికమని విమర్శించారు. అర్ధరాత్రి అరెస్టులు చేసిన, వీటన్నింటిని ఛేదించుకుంటూ హైదరాబాద్ కు వెళ్ళిన ఆశాలపై కాళ్లు బూట్లతో తన్ని, సొమ్మసిల్లి పడిపోయిన విడవకుండా అత్యంత ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించిందని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో అందరికీ అడిగే హక్కు ఉందన్నారు. ప్రజా పరిపాలన ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. హక్కులు అడుగుతే అర్ధరాత్రి అరెస్టులు, నిర్బంధాలు, లాఠీచార్జిలా ఇలాంటి ప్రభుత్వాలను కార్మిక వర్గం ఇంటికి పంపిన చరిత్రలు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. ఆశా వర్కర్ల హక్కులకై ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆశ వర్కర్లు జయలక్ష్మి, ఇందిరమ్మ, లక్ష్మి, వెంకటమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు

## అదుపుతప్పి లారీ బోల్తా : డ్రైవర్కు స్వల్ప గాయాలు



**చారకొండ మేజర్‌న్యూస్:** అదుపుతప్పి లారీ బోల్తా పడిన సంఘటన చారకొండ మండలంలోని మర్రిపల్లిలో జడ్చర్ల-కోదాడ జాతీయ రహదారిపై మంగళవారం చోట చేసుకొంది. స్థానికులు తెలిపి వివరాల ప్రకారం దేవరకొండ నుంచి కల్వకుర్తి వైపు 30 టన్నుల ప్లాస్టిక్ సీడ్స్ లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడింది. డ్రైవర్ సురోజిత్కు స్వల్పగాయాలు కావడంతో చికిత్స కోసం కల్వకుర్తికి ప్రైవేట్ వాహనంలో తరలించారు. మర్రిపల్లి నుంచి చారకొండ వరకు బైపాస్ రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్నాయి. దేవరకొండ నుంచి మర్రిపల్లి వరకు జాతీయ రోడ్డు పనులు చేసి వదిలేశారు. రోడ్డు కాంట్రాక్టర్లు పనులు జరుగుతన్న ప్రదేశంలో సూచిక బోర్డులు పెట్టలేదు. మర్రిపల్లి నుంచి చారకొండ వరకు సింగిల్ రోడ్డు ఉండడంతో వాహనదారులు గమనించక వేగంతో వెళ్తున్నారు. గతంలో ఈరోడ్డులో అనేక ప్రమాదాలు జరిగి మృతి చెందిన సంఘటనలున్నాయ దీని స్థానికులు పేర్కొన్నారు. ఈఘటనపై ఏలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ శంషోద్దీన్ తెలిపారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత



**కృష్ణ మేజర్ న్యూస్:** మండలంలోని కృష్ణానది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక టిప్పర్ ను మంగళవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై నవీద్ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో హెడ్ కానిస్టేబుల్ యాదగిరి, సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా టైరోడ్ మీదుగా 150 జాతీయ రహదారి యాద్గిర్ (కర్ణాటక) వైపు టిప్పర్ ప్రయాణిస్తుండగా అనుమానంతో ఆ టిప్పర్ ను ఆపి తనిఖీలు చేశారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా గుర్తించి ఆ టిప్పర్ ను పోలీస్ స్టేషన్ తరలించి,టిప్పర్ యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీద్ తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

## ఆశాలపై ప్రభుత్వ నిర్బంధం ఆపాలి : సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తి




**పాలమూరు మేజర్ న్యూస్:** ఆశ వర్కర్లపై ప్రభుత్వ నిర్బంధము ఆపాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కురుమూర్తి అన్నారు. మంగళవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ప్రదర్శనగా అంబేద్కర్ చౌరస్తాకు చేరుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24న చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లాలని నిర్ణయించుకున్న ఆశలను భయభ్రాంతులకు గురి చేయడం సరైంది కాదన్నారు. కేసులు పెడతామని జైళ్లకు పంపుతామని బెదిరించడం ప్రభుత్వానికి తగదన్నారు. చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్ళనీయకుండా హౌస్ అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించి ఉద్యమాన్ని అణిచివేయడం సిగ్గుచేటు అన్నారు.బస్సుల్లో రైల్లో వాహనాలపై వెళ్తున్న ఆశ వర్కర్లను కిందికి దింపి అరెస్టులకు పాల్పడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పెట్టిన ఫిక్స్డ్ వేతనం 18000 ఇవ్వాలని అడగడం నేరమా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దీప్లానాయక్ మాట్లాడుతూ ఆశా కార్మికులను మహిళలని చూడకుండా లాటి చార్జీ ఎంతవరకు సమంజసం అన్నారు. ఆశ వర్కర్లను మగ పోలీసులతో అరెస్టులు చేయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఆశా వర్కర్ల జీతాలు పెంచకపోతే ఉధృత పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి చంద్రకాంత్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు పద్మ ,యాదమ్మ, సౌజన్యసంధ్య, భువనేశ్వరి, చంద్రలేఖ, గౌతమి పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టాలి -జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. ఆర్. సునీత




**అమరచింత, మేజర్ న్యూస్:** బాల్య వివాహాలను అరికట్టేందుకు అందరూ సహకరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. ఆర్. సునీత కోరారు. మంగళవారం అమరచింత మండల కేంద్రంలోని చేనేత ఉత్పత్తుల కంపెనీ దగ్గర కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ చిన్న వయసులో ఆడపిల్లలకు వివాహాలు చేయడం వలన శారీరిక మానసిక సమస్యలు ఉత్పన్న మౌతాయని అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు చట్టాలపై అవగాహన సదస్సులో ఈమె ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు అదేవిధంగా ఉమ్మడి కుటుంబం వల్ల ఎన్నో లాభాలు మరియు సంతోషాలు ఉంటాయని కాబట్టి చిన్న చిన్న తగాదాల వలన భార్యా,భర్తలు అన్న,తమ్ముళ్ళు విడిపోరాదు అని కోరారు. చట్టాలను వివరించడంలో భాగంగా బాల్యవివాహాల చట్టం బాల కార్మికుల చట్టం మోటార్ వెహికల్ యాక్ట్ సైబర్ క్రైమ్స్ గురించి తెలియజేశారు.అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి వి. రజని మాట్లాడుతూ ప్రజలకు, విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించేందుకు సేవా సంస్థ కృషి చేయుచున్నాదని తెలియజేశారు. న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ కే కవిత, జూనియర్ సివిల్ జడ్జ్ వై జానకి గ్రామీణ అభివృద్ధి సంస్థ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మంచి నీటి సదుపాయం కల్పించిన మహానందీశ్వర్



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మంచినీటి సదుపాయం కల్పించాలని ఉద్దేశంతో వాటర్ ప్లాంట్ ప్రారంభించడం జరిగిందని పాఠశాల పూర్వ విద్యార్థి మహానందీశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా మహానందిశ్వర్ మాట్లాడుతూ సొంత నిధులతో విద్యార్థుల సౌకర్యం కోసం మంచినీటి సదుపాయం కల్పించాలని ఉద్దేశంతో పాఠశాలలో వాటర్ ప్లాంట్ ను నెలకొల్పడం జరిగిందని అన్నారు. అనంతరం మహానందిశ్వర్ దంపతులకు పాఠశాల హెచ్ఎం నాగరత్నమ్మ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచులు వీరబసంత్, జగదీశ్వర్, న్యాయవాది అయ్యప్ప అఖిలపక్ష నాయకులు వీరన్న కానుగంటి నారాయణ గొల్ల కృష్ణయ్య ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** రంగారెడ్డిగూడ గ్రామ పంచాయతీలో బోయ ఆంజనేయులు( 45) అనారోగ్యంతో మరణించారు.మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డిఅంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.

## చెక్ డాంలో మునిగి వ్యక్తి మృతి

**గోపాలపేట మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మున్నూరు గ్రామ శివారు చెక్ డాం లో ఓ వ్యక్తి మునిగి మృతి చెందినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి వివరాలు ఇలా ఉన్నాయి వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్ కాలనీకి చెందిన ఆవుల బోయ శీను (29) మండల పరిధిలోని మున్ననూరు గ్రామ శివారు చెక్ డాంలో ఈతపడుతూ ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందడంతో ఆవుల విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

## ఆశ వర్కర్లు నల్ల బ్యాడ్జీలతో నిరసన



**నవాబుపేట్ మేజర్ న్యూస్** మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు.ఆశ వర్కర్ల ధర్నా నిరసన కార్యక్రమంలో భాగంగా ఈనెల 24వ,తేదీన చలో హైదరాబాద్ ధర్నా కార్యక్రమంలో ఆశ వర్కర్లను అక్రమంగా అరెస్టులు చేసి నిర్బంధించడం జరిగిందని,దానికి నిరసనగా సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ముందు నల్ల బ్యాడ్జీలతో ఆశ వర్కర్ల సమస్యలను,డిమాండ్లను పరిష్కరించాలంటూ నిరసన ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు నిర్మల,కార్యదర్శి జ్యోతి,కోశాధికారి శ్రీమత్తమ్మ మండల పరిధిలోని అన్ని గ్రామాల ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## పుట్టుచీర కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** హైదరాబాద్ కొండాపూర్ లోని ఓ ఫంక్షన్ హాల్లో మంగళవారం జరిగిన పెద్దమందడి మండలం మనిగిళ్ల గ్రామానికి చెందిన మంగలి వెంకట్రాములు మనవరాలు యశస్విని పట్టుచీర కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు పిల్లల జీవితాల్లో ముఖ్యమైన రోజులను ఈ విధంగా నిర్వహించుకోవడం శుభసూచకమని, ఇలాంటి ఆనందాలు వారి భవిష్యత్తులో మరుపురాని జ్ఞాపకాలుగా మిగిలిపోతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్యక్రమంలో మనిగిళ్ల గ్రామ సర్పంచ్ సరితా తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమల మహేష్, ఆర్యభవన్ శ్రీను, చీర్ల శేఖర్, గ్రామస్తులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ వసుళ్ళపై దృష్టి పెట్టాలి

### - ప్లాట్లను క్రమబద్ధీకరించకపోతే చర్యలు తప్పవు

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీలో ఎల్ఆర్ఎస్ వసూళ్లపై అధికారులు దృష్టి పెట్టి మున్సిపాలిటీకి ఆదాయం పెరిగేటట్లు చూడాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం అమరచింత పురపాలక కార్యాలయంలో అధికారులతో ఆస్తి, నల్లాల పన్నుల వసూళ్లపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. మున్సిపాలిటీలో పన్నుల వసూళ్లలో లక్ష్యాలను సాధించాలని ఆదర్శ్ సురభి కోరారు. మునిసిపాలిటీలో పన్నుల వసూళ్లలో వేగం పెంచాలని, ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పురపాలకలో బిల్ కలెక్టర్ ల తో సహా సిబ్బందిని అందర్నీ పన్నుల వసూళ్ల లో భాగస్వామి చేసేటట్లు చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళిక బద్ధంగా పన్నుల వసూళ్లపై ప్రజల దగ్గరికి వెళ్లి ఇంటి పన్నులను మిగతా పన్నుల అన్నింటిని వసూళ్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పన్నుల వసూళ్ల కోసం వెళ్లే సిబ్బంది వద్ద తప్పనిసరిగా అత్యధిక బకాయిలు ఉన్న వారి జాబితా ఉండాలని సూచించారు. బకాయిలు ఉన్నవారికి నోటీసులు పంపించాలని డోర్ టు డోర్ వెళ్ళినప్పుడు కూడా యజమానులకు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపాలిటీలో ఆదాయం, ఖర్చులపై ఆదర్శ సురభి సమీక్షించారు. మున్సిపల్ కమిషనర్ పన్నుల వసూళ్లపై దృష్టి సారించి మున్సిపాలిటీకి అధిక ఆదాయం వచ్చేటట్లు చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఇదివరకే ఎల్ ఆర్ ఎస్ లపై వెయ్యి రూపాయలు కట్టి చేసుకున్న వారి దగ్గర తప్పనిసరిగా ఎల్ ఆర్ ఎస్ ఫీజును రెగ్యులైజ్ చేసే విధంగా పన్నులను వసూలు చేసేటట్లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎల్ ఆర్ ఎస్ ద్వారా ప్లాట్లను క్రమబద్ధీకరించకపోతే అనధికారిక లే అవుట్ లపై చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిబాబు, మేనేజర్ యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి/ షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం లో వివిధ మండలాల్లోని గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి/షాది ముబారక్ లబ్ధిదారులను స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం మార్కెట్ చైర్మన్ రజిత మల్లేష్ తో కలిసి మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. ముఖ్యంగా వ్యవసాయాన్ని పండుగ చేయ డానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందులో భాగంగా రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, రైతుబీమా, పంటల బీమా పథకాలతో రైతన్నలను ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, వెంకట్ గౌడ్ మరియు వివిధ మండలాల అధ్యక్షులు, తాసిల్దార్ లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కోస్గి ఆస్పత్రిని తనిఖీ చేసిన మెడికల్ డైరెక్టర్..

### - ఆస్పత్రిలో మెడిసిన్ వివరాలపై ఆరా

### - దవాఖానలో పరిసరాల పరిశీలన



**కోస్గి మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఆస్పత్రిలలో కనీస వసతుల ఏర్పాట్లపై ప్రభుత్వ ఆస్పత్రిలో ఐడిఎస్ పి జాయింట్ డైరెక్టర్ శివ బాలాజీ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగళవారం కోస్గి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని ప్రధాన వసతులను పరిశీలించారు. ఆస్పత్రిలోని ల్యాబ్, రక్త పరీక్షల నమూనాలను, మందుల స్టాక్ పాయింట్, మందుల కొరత, ఎక్స్ రే మిషన్ పరిశీలన అదే విదంగా ఫైర్ తదితర అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కోస్గిలో 50 పడకల ఆసుపత్రిలో వసతులు ఆశించిన మేరకు ఉన్నాయని అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఇంచార్జి సూపరిండెంట్ అనుదీప్ మాట్లాడుతూ జాయింట్ డైరెక్టర్ శివ బాలాజీ రెడ్డి కోస్గి దవాఖానలో ఆకస్మికంగా తనిఖీ చేసారని అన్నారు. ఆసుపత్రిలో అన్ని విభాగాలను పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలి : సిపిఎం



**పాలమూరు మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సమస్యల పరిష్కరించి ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలనీ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్ నాయకులు హనుమంతు డిమాండ్ చేశారు. మహబూబ్నగర్ రూరల్ మండలంలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో మాచినపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి వినతిపత్రం అందజేశారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, వ్యవసాయ కూలీలకు ఆత్మీయ భరోసా, సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని, వృద్ధాప్య,వితంతు, వికలాంగులు, చేతివృత్తులకు పెన్షన్లు తక్షణమే మంజూరు చేయాలని, ఉపాధి పనులు సత్వరమే ప్రారంభించాలని రైతు భరోసా పంట రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయాలని కోరారు. స్థానిక సమస్యలు పరిష్కరించకపోతే ఏప్రిల్ మొదటి వారంలో ఎంపీడీవో ఎమ్మార్వో కార్యాలయం ముందు ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు వి హనుమంతు, లింగం గౌడ్, భగవంతు, దున్న ఖాదర్, శివలిల, బైండ్ల వెంకటయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యం

### - విజయవంతమైన సుంకిరెడ్డి మెగా జాబ్ మేళా - టాస్క్ సిఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి







**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యమని టాస్క్ సిఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని సి కే ఆర్ ఫంక్షన్ హాల్ లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సుంకిరెడ్డి మెగా జాబ్ మేళా కార్యక్రమం విజయవంతమైంది, వివిధ రకాలైన 68 కంపెనీల ప్రతినిధులు జాబ్ మేళాలో పాల్గొన్నారు, కల్వకుర్తి నియోజకవర్గ నిరుద్యోగ యువత 2500 మందికి పైగా హాజరయ్యారు, ఉద్యోగాలకు ఎంపికైన 230 మంది అభ్యర్థులకు తక్షణమే ఆఫర్ లెటర్స్ అందజేశారు, ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పనే ధ్యేయంగా ముందుకువెళ్తున్నామని ఆయన అన్నారు, నియోజక వర్గంలో దాదాపు పదివేల మందికిపైగా యువతకు ఉద్యోగాల అవకాశాలు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు, ప్రతి సంవత్సరం సుంకిరెడ్డి మెగా జాబ్ మేళా కార్యక్రమం కొనసాగుతుందని స్పష్టం చేశారు, ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు, అదేవిధంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు, నిరుద్యోగ యువత మధ్య సాదాసీదాగా పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సుభాషిణి, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

## విద్యార్థుల సమాజ సేవ అభినందనీయం - జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. కే వి స్వరాజ్యలక్ష్మి




**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఎన్.ఎస్.ఎస్ క్యాంపు ద్వారా విద్యార్థులు సమాజ సేవ చెయ్యడం చాలా అభినందనీయం అని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి డా. కే వి స్వరాజ్యలక్ష్మి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా చందుబట్ల గ్రామంలో నిర్వహించిన జాతీయ సేవా పథకం (%చీూ%) ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గత ఏడు రోజులపాటు విద్యార్థులు గ్రామంలో నిర్వహించిన వివిధ సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. విద్యార్థులు సమాజ సేవలో పాల్గొనడం ద్వారా పొందే సంతృప్తి అమూల్యమని, వారు ఇప్పటి నుండే సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. గ్రామంలో వైద్య ఆరోగ్యంపై విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించడం సంతోషదాయకమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు అనేక విషయాలను నేర్పుతాయని ఆమె గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం. అంజయ్య, వైస్ ప్రిన్సిపాల్ వనిత, డి.పి.ఓ. రేణయ్య, %చీూ% ప్రోగ్రామ్ ఆఫీసర్ రామకృష్ణారావు, పంచాయతీ సెక్రటరీ అన్వేష్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలన పోస్టర్ ఆవిష్కరించిన ఎస్పీ డి.జానకి



**మహబూబ్ నగర్ క్రైమ్ మెజర్మెంట్స్:** గంజాయి లాంటి మత్తు పదార్థాలను, కల్తీ కల్లు నిర్మూలించడం పట్ల ప్రజలు, యువత అవగాహన కలిగి ఉండాలని ప్రజా అవగాహన పోస్టర్ ను మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా ఎస్ పీ జానకి ఆవిష్కరించి డ్రగ్స్ కు బానిసలు కావద్దు. గంజాయి లాంటి మత్తు పదార్థాలను, కల్తీ కల్లు నిర్మూలించడం పట్ల ప్రజలు యువత అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో వారు అందించిన పోస్టర్స్ జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ లకు అందించాం అన్నారు. గంజాయి వల్ల సమాజానికి హాని ఉన్నదని, యువశక్తి నిర్వీర్యం అవుతుందని, గంజాయి నిర్మూలనలో ప్రతిఒక్కరు బాగస్వామ్యం కావాలని అన్నారు. గంజాయి కల్తీ కల్లు యువత ప్రజలు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి. గంజాయి, కల్తీ కల్లు వంటి నిషేధిత పదార్థాల వినియోగం వ్యక్తిగతంగా కుటుంబ పరంగా సమాజ పరంగా తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఎవరైనా గంజాయి విక్రయం లేదా కల్తీ కల్లు తయారీ, సరఫరా, వినియోగానికి పాల్పడినట్లు సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా వుంచబడును. మత్తుమందుల వ్యసనాన్ని నిర్మూలించేందుకు అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. జిల్లాలో ఈ ప్రచారాన్ని మరింత బలపరచడానికి రద్దీ ప్రదేశాలలో పాఠశాల కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డి.ఏస్.పీ బుచ్చయ్య, డి.సి.ఆర్.బి డి.ఏస్.పీ రమణా రెడ్డి, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 24వ వార్డులో ఘనంగా ఇఫ్తార్ విందు



**మహబూబ్‌నగర్ టౌన్ మేజర్ న్యూస్:** పవిత్ర రంజాన్ మాసాంతం ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక. రంజాన్ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని రామయ్య బౌలి 24 వ వార్డు ఎం.ఐ.ఎం మాజీ కౌన్సిలర్ అబ్దుల్ రషీద్ ముస్తాక్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్.బి ఫంక్షన్ హాల్లో ఘనంగా ఇఫ్తార్ విందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి మహబూబ్ నగర్ జిల్లా మత పెద్దలు నాయకులు హాజరయ్యారు. చాలా కాలంగా ప్రతి సంవత్సరం రంజాన్ ఇఫ్తార్ విందును పూర్తిగా ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రంజాన్ పండుగ ప్రజల జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని అల్లాహ్‌ను కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఎజాజ్, అడ్వకేట్ మక్సూద్ బిన్ అహ్మద్ జాకీర్, డాక్టర్ సామ్యూల్, జమీల్, అడ్వకేట్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, మద్దూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757